


కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్

సోమవారం 15, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## సరికొత్త భారతాన్ని నిర్మించడమే

# రాహుల్ లక్ష్యం

- నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ
- జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్, జావేద్
- భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావం
- కాంగ్రెస్ కార్యాలయం నుండి జెడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ గాంధీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్ర కు సంఘీభావంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మిగతా 2లో..

## మంత్రి పొంగులేటి

# సంక్రాంతి శుభాకాంక్షలు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

**తెలుగింట పెద్ద పండుగ సంక్రాంతి** పర్వదినాన్ని అంతా సంబురంగా జరుపుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఆరుగాలం శ్రమించే రైతన్నల పంటలు ఇంటికొచ్చే సందర్భంలో వచ్చే ఈ పండుగ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మిగతా 2లో..




## సరిహద్దుల్లో ముమ్మరంగా

# కోడి పందాలు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంత గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పర్వదినాన మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా అనేక సంవత్సరాలు నుండి కోడిపందాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. న్యాయస్థానాలు సైతం కోడిపందాలను అడ్డుకున్నా సాంప్రదాయం పేరుతో సంక్రాంతికి మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేకచోట్ల కోడిపందాలను నిర్వహించేందుకు బర్లు ఏర్పాటు మిగతా 2లో..

## ప్రజలకు భోగీ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి

2వ పేజీలో..



## సరికొత్త భారతాన్ని నిర్మించడమే

# రాహుల్ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ పరితపిస్తున్నారని అప్రజాస్వామిక పాలనలో మగ్గుతున్న దేశాన్ని కాపాడేందుకు కష్ట పడుతున్నారని తెలిపారు. ఏడాదిన్నర కిందట కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్రను చేశారు. ఈ సమయంలో అ వర్గాల ప్రజలను ఆయన కలుసుకున్నారు. తాజాగా, మళ్లీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్నారని తెలిపారు.రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా ముగించాలని జిల్లా కాంగ్రెస్ తరపున కోరుతున్నట్టు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. పేదలు ఆత్మగౌరవం కోల్పోయారని, నిరుద్యోగంతో యువత కలలు కలగానే మిగిలి పోయాయని మహిళలు తమకు దక్కాల్సిన గౌరవం కోసం తహతహలాడుతున్నారని అన్నారు. అలాగే, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల నిరసన, కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున దహన సంస్కారాలు, పార్లమెంట్లో ఎంపీలు తమ సస్పెన్షన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపటం లాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు, విద్యాహక్కు చట్టాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ప్రతిష్ఠాత్మక చట్టాలకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి వేసిన సంకెళ్లు తొలగిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఐఎన్ టీయూసీ, మహిళా కాంగ్రెస్, మైనారిటి, సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్ల మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల, కమర్తపు మురళి, మిక్కిలినేని నరేందర్,పల్లెబోయిన భారతిచంద్రం, షేక్ నాగుల్ మీరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వడ్డేబోయిన నరసింహరావు, వడ్డేబోయిన శంకర్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రషీద్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,వాసిం, ఏలూరి రవికుమార్, కొట్టెముక్కల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి, నగర ఐఎన్ టీయూసీ, ఓ బి సి అధ్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, కాలంగి కనకరాజు, సంపటం నరసింహరావు, దొన్వాన్ వెంకట్రావు, నుకారాపు వేంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రెహమాన్,జ్యోతి, దామా స్వరూప, సుగుణ, తవిడబోయిన రవి, ముజాహిద్దీన్,షేక్ జానిమియా,మియాభాయ్, మహమూద్, జెర్రిపోతుల అంజని కుమార్, బోయిన వేణు, సుదర్శన్, ఉన్నం రాజశేఖర్, బీరెడ్డి రమేశ్, రమేష్, పర్వత శ్రీనివాస్, గడ్డికొప్పుల ఆనందరావు, కందుల శ్రీను, కొలిపొంగు రమేశ్, పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి

# సంక్రాంతి శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి..)

ఇందిరమ్మ రాజ్యంలో కర్షకులందరికీ లబ్ధి చేకూరుస్తామని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కౌలు రైతులు సహా కూలీలు, అన్నిరకాల కార్మిక, శ్రామికులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. వాకిళ్లలో ఆడపడుచులు తీర్చిదిద్దిన తీరొక్క రంగవల్లులు, పేర్చిన గొబ్బెమ్మలు, కలిసిమెలిసి చేసుకునే పిండివంటలు, డూడూ బసవన్నల ఆటలు.. అత్తారింటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో అంతా సందడి నెలకొనే ఈ సంప్రదాయం ఎంతో మధురానుభూతిని మిగులుస్తుందని పొంగులేటి తెలిపారు.

## సరిహద్దుల్లో ముమ్మరంగా

# కోడి పందాలు

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. మధిర నియోజక వర్గానికి కూత వేట దూరంలోనే ఆంధ్ర సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అనేక ఏర్పాట్లు చేశారు. మధిరకు సరిహద్దులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఊటుకూరు, నెమలి, వినగడప, పెనుగంచిప్రోలు, వత్సవాయి, లింగాల, చీమలపాడు, తిరువూరు, మైలవరం, పెద్దాపురం తదితర గ్రామాల్లోని మామిడి తోటలో కోడిపందాలతో పాటు, జూదం, నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మామిడి తోటలో ప్రత్యేకంగా బరులు ఏర్పాటు చేసి వాటి చుట్టూ రక్షణగా రాతి స్తంభాలను పాతి వాటికి ఇనుప తీగతో ప్రత్యేకంగా కంచెను ఏర్పాటు చేశారు. పందాలు నిర్వహించే చోట మాంసాహారంతో భోజనం, మందు సైతం అందుబాటులో ఉంచారు. తెలంగాణ రాష్ట్రంలో కోడిపందాలుపై నిషేధం ఉండటంతో పందెం రాయుళ్లు తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేకంగా సరిహద్దు గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. కోడిపందాలు చూసేందుకు మధిర నియోజకవర్గం నుండి ప్రజలు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. కొంతమంది అయితే పోటీల్లో కూడా పాల్గొన్నారు.

## ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్‌కు

# ఇద్దరు మహిళా క్రికెటర్లు

- ఖమ్మం నుంచి అంజలి నవీన
- అభినందించిన తెలంగాణ టి20 విమెన్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్









**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

త్వరలో చెన్నై వేదికగా జరుగునున్న సౌత్ జోన్ ఇంటర్ మహిళా క్రికెట్ టోర్నమెంట్ కు ఖమ్మం నుంచి అంజలి, నవీన ఎంపికయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన వీరిద్దరూ ఉస్మానియా విశ్వవిద్యాల యం జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఓయూ జట్టుకు ఎంపికయిన ఇద్దరు మహిళా క్రికెటర్లకు తెలంగాణ ఉమెన్ టీ 20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా. కూరపాటి ప్రదీప్ కుమార్ అభినందిం చారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు ఖమ్మం జిల్లా ముదిగొండ మండ లం మేడేపల్లి గ్రామానికి చెందిన అంజలి ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నారు. చెన్నైలో జరగ నున్న సౌత్ జోన్ ఇంటర్ విమెన్ క్రికెట్ టోర్నమెంట్ కు దాదాపు 35 జట్లు పాల్గొన్నాయి. సౌత్ జోన్ కు సంబంధించి వివిధ యూనివర్సిటీలకు చెందిన మహిళ క్రికెటర్లు పాల్గొననున్నారు. ఈ టోర్నమెం ట్లో ఖమ్మంకు చెందిన ఇద్దరు మహిళ క్రికెటర్లు ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు ఎంపీ కావడం పట్ల తెలంగాణ మహిళా టి20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రశంసలు కురిపించారు. ఇద్దరు మహిళ క్రీడాకా రులు ఉస్మానియా యూనివర్సిటీకి ప్రాతినిధ్య వహించడం అభినందించదగ్గ విషయమని డాక్టర్ ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కోచ్ మతిన్, పిడి సామేలు, కోచ్ రాజ్ కుమార్, సెలెక్టర్ అనిత మిశ్రా తదితరులు జట్టు సభ్యులను అభినందించారు.

## ప్రజలకు భోగీ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి

**మధిర, కెరటం న్యూస్**

తెలంగాణ ప్రజలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగీ, సంక్రాంతి, కనుమ ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలోనే తాము ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద శాతం అమలు చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో తొలిరోజు ఆదివారం భోగి వేడుకలను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు.

## న్యూ లక్ష్మీపురంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**మధిర (ముదిగొండ), కెరటం న్యూస్**

ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, మద్దినేని స్వర్ణ కుమారి, దేవరపల్లి అనంత రెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా మహిళకు ముగ్గులు పోటీలు నిర్వహించగా ఆ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న మహిళలకు మరియు గ్రామస్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విచ్చే సిన ముఖ్య అతిథులను యువత ఘ నంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువత మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.










# రాగూర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక రాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత ముగ్గు వేసి ముత్యాల ముగ్గుల పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి ప్రత్యేక వేషధారణతో మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబురాలు ఆటపాటలతో,అందమైన ముత్యాల ముగ్గులతో,హరిదాసు వేషధారణతో భోగిమంట లు వేసి భోగి మంటల చుట్టూ అధ్యాపకులు,విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పి ఓ లింగారావు, మజీద్,నాగలక్ష్మి,హేమలత, చైతన్య, వేణు, రాము, నరేంద్ర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా రాంపురంలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ!

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

అయోధ్య రాముడి పూజిత అక్షింతలను గార్ల మండలం రాంపురం గ్రామాలో శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. రాంపురంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు గ్రామం లోని స్థానిక ముత్యాలమ్మ తల్లి దేవాలయములో పూజలు చేశారు. ఊరేగింపుగా వెళ్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీను, సర్పంచ్ తారాభాయ్ ఉప సర్పంచ్ ఎడవల్లి నవత,ఎడవల్లి ఉపేందర్, ఆడేపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

గార్ల మండలంలోని సీతంపేట గ్రామం రామాలయంలో గోవింద నామస్మరణ తో మార్మోమోగింది. గోవింద నామస్మరణతో మండల వైష్ణవ ఆలయాలు మార్మోగాయి.. జై శ్రీ గోదా,రంగనాథస్వామికి జై అంటూ భక్తుల తన్మయత్వంతో ఆలయాలన్నీ ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. నెలరోజుల పాటు కొనసాగిన ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా పలు అంశాలను దృష్టిలో ఈరోజు సీతంపేట రామాలయంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణము అత్యంత వైభవ వేదంగా వైభవోపేతంగా జరిగింది గ్రామ సర్పంచ్ శ్రీ బానోతు లావణ్య శ్రీనివాస్ దంపతులు, కురుకుంట్ల కిషోర్ సుజాత దంపతులు, మరియు బాల్ సింగ్ సిరి దంపతులు కళ్యాణం పీటల మీద కూర్చొని కళ్యాణాన్ని నిర్వహించారు. అర్చకులు తిరునగరి యాదగిరి స్వామి కళ్యాణి నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో శ్రీ గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. గోదా కల్యాణం సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మికత నెలకొంది.







## రాగూర్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక రాగూర్ విద్యాసంస్థల లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన క్రీడల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ఉక్కు నరాలు,ఇనుప కండరాలు ఉడుకు నెత్తురు కలిగిన యువతనిస్తే ఈ దేశపు రూపురేఖలు మారుస్తానని నాడు వివేకానంద చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని వారి బాటలో పయనించాలని అన్నారు. నేడు యువత కొత్త కొత్త ఆలోచనలు కొత్త కొత్త ప్రయోగాలతో తమలోని నీ గూడా శక్తిని బయటకు తీసి ప్రపంచానికి దిశ,దశ లను నిర్దేశించాలని కానీ నేటి యువత చెడు యసనాలకు బానిసలు అవుతున్నారని పాఠశాల కళాశాల స్థాయి నుంచి చెడు వ్యసనాలకు ఆకర్షితులవుతున్నారని గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత మానసిక స్థితిని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,ఘర్షణలకు,హత్యలకు కారకలవుతున్నారని దీంతో జైలు పాలవుతున్నారని అన్నారు. ఎవరికోసమో, దేని కోసమో ఎదురు చూడకండి మీరు చేయగలిగింది చేయండి ఎవరి మీద ఆశ పెట్టుకోకండి. అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తుచేసుకొని యువత భారతదేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ప్రపంచంలోనే భారతదేశాన్ని బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని కోరారు.యువజన దినోత్సవం సందర్భంగా రాగూర్ విద్యాసంస్థ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత,ఎన్ఎస్ఎస్పి ఓ లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు,అధ్యాపకులు మజీద్, వేణు,రాము,చైతన్య,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- మాజి మంత్రి పువ్వాడ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. (సోమవారం) సంక్రాం తి, కనుమ పండుగల సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భగవం తుడి అశీసులతో ప్రజలందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి



తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో అందరి కుటుంబాలు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. మామిడి తోరణాలతో, ముత్యాల ముగ్గులతో, కళకళలాడే వాకిళ్లతో సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నేడు భట్టి విక్రమార్కకు పౌర సన్మాన కార్యక్రమం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పౌర సన్మాన కార్యక్రమం 16వ తేదీన సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా గల సభా ప్రాం గణం నందు నిర్వహించడం జరుగుతుంది. కావున మండలం లోని ముఖ్య నాయకులు వివిధ గ్రామాల నాయకులు,యువత, నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పౌరు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.

### మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా భోగి సంబరాలు

మధిర, కెరటం న్యూస్

మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి ముందుగా భోగి మంటలు వెలిగించి మహిళలు పిల్లలు ఆనందోత్సవాలతో అందరూ కలిసి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణలో సంప్రదాయ బద్దంగా మూడు రోజులు నిర్వహించే సంక్రాంతి పండుగను మా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగిమంటలతో వేడుకను ప్రారంభించి చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోసి దీవించడం జరుగుతుంది. ఈ పండుగను ప్రతి సంవత్సరం స్విమ్మింగ్ సభ్యులందరూ కులమతాలకు అతీతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో వేడుక నిర్వహించడం చాలా సంతోషంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం అవ్వటానికి కృషిచేసిన గండూరి రాంబాబు, బజాజ్ సాంబి రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కేఎన్ అర్, ఇన్ స్టైల్ రాము గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.








### బిక్కసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డిపై

# చర్యలు తీసుకోండి..

- తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- కార్పొరేటర్ భర్తలు బిక్కసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డి లు బెదిరింపులకు పాల్పడుతున్నారు
- విలేకరుల సమావేశంలో బాధితుడు పాలకుర్తి కృష్ణ దంపతులు ఆవేదన




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఖమ్మం అర్బన్ సర్వే నంబర్ 94 లో 100 గజాల నివాస ఇంటి స్థలం పట్టాను పాలకుర్తి జ్యోతి పేరుతో మంజూరు చేయటం జరిగిందని, అన్ని అనుమతులు తీసుకొని ఇంటిని నిర్మించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు పాలకుర్తి కృష్ణ, అతని భార్య పాలకుర్తి జ్యోతి తెలిపారు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన నివాస స్థలంలో ఇంటిని నిర్మించుకోవటం జరిగిందని, ఆ విలువైన భూమిని తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మాపై కార్పొరేటర్ భర్తలు బిక్కసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డి లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇదే స్థలాన్ని 2004 సంవత్సరంలో వైరా ఎమ్మార్వోగా పని చేస్తూ, ఎలక్షన్ డ్యూటీ లో మరణించిన కందుల నాగేశ్వరరావు భార్య కందుల మార్తమ్మకు 2011 సంవత్సరంలో అవార్డు కాపీ కింద, సర్వేనెంబర్ 94 లో 175 గజాల నివాస స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వటం జరిగిందని, కందుల మారతమ్మ, అతని కుమారుడు కందుల అనిల్ ( రెవిన్యూ ఉద్యోగి ) చెబుతున్నారని, ఈ స్థలాన్ని 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత ( 20వ డివిజన్ కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంత లక్ష్మి అత్త) బిక్కసాని జస్వంత్ కు తల్లి...కందుల మారతమ్మ, కందుల అనిల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని,2011 సంవత్సరంలో వాళ్లకి నిజంగా 175 గజాల రివార్డ్ కాపీ ఇచ్చుంటే, వాళ్లు 2021 రెవెన్యూ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకొని జస్వంత్ తల్లి సాయి గీత, గంగసాని అప్పారావు కు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉంటుందనిని తెలిపారు. కానీ రెండు సంవత్సరాల ముందే అంటే 2019 సంవత్సరంలోనే ఎలాంటి ఎన్ఎసి లేకుండా రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో టి ఎస్ బి పాస్ లో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, ఆ టైంలో కూడా ఎలాంటి ఎన్వోసీ పెట్టలేదని తెలిపారు. అంతకంటే ముందే 2011 నే తాము ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు . 2004 తర్వాత నిర్మాణంలో ఉన్న నా ఇంటికి ఏ విధంగా పర్మిషన్ వారికి ఇచ్చారో తెలియడం లేదని,నా దగ్గర 2004లో 100 గజాలు ఇచ్చినట్టుగా పట్టా, 2004 తర్వాత నిర్మాణం చేయుట నా ఇంటి ఫోటోలు నా దగ్గర ఉన్నాయి అన్నారు. ఈ స్థలం వివాదం పై టీఆర్ఎస్ మాజీ మంత్రి అనేకసార్లు నన్ను బెదిరించి, నాకు ప్లాట్ వదులుకోవాలని వార్నింగ్ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ కు సహకరించిన కందుల మార్తమ్మ, కందుల అనిల్ కుమార్, గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత, బిక్కసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డి ,బిల్డింగ్ అండ్ ప్లానర్ వెంకట్రావులపై చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ భద్రు నాయక్, సంఘం జిల్లా నాయకులు పి సుధాకర్ పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కేలండర్ ఆవిష్కరణ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు, మున్నూ రుకాపు సంఘం రాష్ట్ర గౌరవా ధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర గారు మున్నూరుకాపు డెవలప్మెం ట్ ఫోరం ప్రచురించిన నూతన సంవత్సర కేలండర్ (2024)ను ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ లోని తన నివాసంలో ఆదివారం ఎంపీ రవిచంద్ర నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, ప్రధాన కార్య దర్శి సాయిబాబా పటేల్, ఉపాధ్య క్షులు గుమ్మడి వేణు పటేల్, రాయు డు పటేల్,మహేష్ పటేల్ అంజయ్య పటేల్, దేవేందర్ పటేల్,శ్రీధర్ పటేల్, రాజ బాబు పటేల్, సంఘం ప్రముఖులు కొత్త లక్ష్మణ్ పటేల్, ఆకుల శివ పటేల్,ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు మున్నూరుకాపు డెవలప్మెంట్ ఫోరం చైతన్య యాత్ర జ్ఞాపికను బహుకరించారు.వారంతా ఎంపీ వద్దిరాజుకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# చెడు వ్యసనాల నుండి యువతను కాపాడుదాం

- నో గంజా నో డ్రగ్స్ పై ప్రతి చర్చిలో అవగాహన కల్పించాలి
- పాస్టర్స్ మీట్‌లో “లంకా ప్రచారం

మధిర, కెరటం న్యాయ ప్రతినిధి

మధిర పట్టణంలోని హనుమాన్ కాలనీ శివారులో ఉన్న యేసుక్రీస్తు కల్వరి ప్రార్థనా మందిరంలో ఆదివారం సాయంత్రం మధిర మండల ఫాస్టర్ లు కమిటీ పెద్దల ప్రత్యేక సమావేశంలో మధిర డివిజన్ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షలు పాస్టర్ ఎన్ బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక సమావేశ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు, మధిర ఆశమిత్ర లంకా కొండ య్యను ప్రత్యేకముగా ఆహ్వానించగా క్రైస్తవ పెద్దలకు వివద పాస్టర్ లకు సాంఘీక సలహాదారుడుగా వుంటూ అనేక సామాజిక సేవలు ప్రతి పాస్టర్ చేపట్టాలి అని తెలియజేస్తూ ప్రత్యేకముగా మధిర డివిజన్ లో గంజాయి, మత్తు పదార్థాలకు ప్రధానముగా యువత ఆకర్షితులు అవుతూ జీవితాలు పాడుచేసుకుంటున్నారు. కనుక ప్రతి ఒక్కరు యువత క్షణికావేశంలో చెడు వ్యసనాలకు గురి కాకుండా కాపాడి చైతన్య పరిచే బాధ్యత ప్రతి క్రైస్తవ పెద్దలకు (సేవకు లుకు)ఉండాలి అని కొండ య్య సూచించారు. అనంతర నో గంజా -నో డ్రగ్స్ బులెటిన్ పెద్దల చేతుల మీదుగా ప్రదర్శించినారు. ఇలాంటి సమాజహిత కార్యక్రమం చేపట్టిన కొండయ్యను పాస్టర్ ఫెలో షిప్ కమిటీ పెద్దలు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మధిర మండల పాస్టర్ ఫెలోషిప్ పెద్దలు ఎన్ బాబురావు, టి ఆనందరావు, జి దయాకర్, వి జాషువా, టీ జీవరత్నం, అజయ్ కుమార్, సత్యానంద%శీ%, కృష్ణమూర్తి, పాస్టర్ జాన్ పీటర్ పాల్, రెవరెండ్ దాసు, పాస్టర్ నతానియేలు, సౌల్ తదితరులు పాల్గొన్నారు.








భోగి పర్వదినం సందర్భంగా ఖమ్మంలో తన ఇంటి ముందు కుటుంభ సభ్యులతో భోగి మంటల ముందు రైతు నాయకుడు నల్లమల వెంకటేశ్వర రావు..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

## అమ్మ న్యూస్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా అమ్మ న్యూస్ ఛానల్ క్యాలెండర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయాలను సంస్కృతిని గుర్తు చేస్తూ అద్భుతమైన క్యాలండర్ ప్రచురించారనీ ప్రశంసించారు. అమ్మన్యూస్ యాజమాన్యానికి ప్రేక్షకులకు ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఖమ్మం జిల్లా స్టాఫర్ ఉపేందర్, అడపాల నాగేందర్, బోల్లం శ్రీనీవాస్ కంట్రిబ్యూటర్స్ హరి, నాగరాజు, జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, రామిశెట్టి విజేత, టౌన్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కొరకొప్పుల రాంబాబు,బిక్కి గోపి, ఎలెక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి, కాపర్తి నరేంద్ర, ఉత్కంఠం శ్రీను, మంద మోహన్ రావు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, పప్పుల వేణు, జీవన్ రెడ్డి, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఠాగూర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

స్థానిక ఠాగూర్ వారి క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సిఈసి, హెచ్ఈసి గ్రూపులు చదివిన 2007-2009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత పలు ప్రాంతాలలో వివిధ రకాల వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను నేమరవేసుకుని ఆనందోత్సాహాల నడుమ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఆనాడు విద్యాబోధన చేసిన అధ్యాపకులు ఎస్.ఎం రఫీ, డాక్టర్ గుడిమెట్ల మోహనరావు, నాగనబోయున లింగారావు, ఎస్.పి.బాబు, కనకరత్నం, కాజా కృష్ణమూర్తి తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అనాటి అధ్యాపకులు మాట్లాడుతూ చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటను ఠాగూర్ జూనియర్ కళాశాల వేస్తుందని అన్నారు. పలు వృత్తులలో వివిధ హోదాలలో పని చేస్తున్న పూర్వ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో సమాజానికి, పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు, సమస్త ప్రాణికోటి పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని, బుడుగు బలహీన వర్గాలకు చేయుతను అందించాలని సూచించారు. తదుపరి సంక్రాంతి బోగీ సందర్భంగా పూర్వ విద్యార్థుల పిల్లలకు బోగీ పండ్లు పోశారు. ఈ కార్యక్రమంలో 2007-09 బ్యాచ్ సిఈసి, హెచ్ఈసి గ్రూపుల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు చేయూతనిస్తున్న భాగం సేవా ఫౌండేషన్

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి

సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు, క్రికెట్ క్రీడాకారులకు భాగం సేవా ఫౌండేషన్ వారు చేయూతనిస్తున్నారు. భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్నారై భాగం రాకేష్ సోదరుడు భాగం రాజేష్ ఆదివారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలలో పాల్గొననున్న గోవిందాపురం ఏ క్రీడాకారులకు 15 టీ షర్టులను అందజేశారు. అంతేకాకుండా ముగ్గుల పోటీలకు భాగం సేవా ఫౌండేషన్ తరపున నగదు బహుమతిని అందజేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. చదువులలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన యువతకు సేవా ఫౌండేషన్ చేయూతనిస్తుందన్నారు. ఈ సేవ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టడం అభినందనీయం. పలువురికి ఆదర్శంగా నిలిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు.

